క్లుప్తంగా

ఆడపిల్ల పుడితే కానుక



దోమలపెంట(అచ్చంపేట)/మన్ననూర్: గ్రామంలో ఆడపిల్ల పుడితే రూ.3,016లు పోస్టాఫీసులో డిపాజిట్ చేస్తానని సర్పంచ్ చత్రునాయక్ అన్నారు. అమ్రాబాద్ మండలం వటువర్లపల్లికి చెందిన మహిళ ఆడపిల్లకు జన్మ నివ్వగా, సొంత ఖర్చులతో రూ.3,016లు డిపాజిట్ చేస్తానని ప్రకటించారు. ఆడపిల్ల భారం కారాదని తెలిపేందుకే తన వంతుగా సాయం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దోమలపెంట ఎంపీటీసీ బి.మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ చిత్రపటం తప్పనిసరి

మన్ననూర్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ చిత్రపటం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో తప్పనిసరిగా ఏర్పాటు చేయాల్సిందేనని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకుడు సంబు వెంకటరమణ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని ప్రపంచ దేశాలు సైతం కీర్తిస్తున్నాయని అన్నారు. గణతంత్ర వేడుకల్లో అంబేడ్కర్ చిత్రపటాన్ని విధిగా పెట్టి కార్యక్రమం నిర్వహించాలని కోరారు.

29 నుంచి బోనాలు

కొల్లాపూర్: పట్టణంలో ఈనెల 29వ తేదీ నుంచి గ్రామ దేవతలకు బోనాలతో నైవేద్యాలు సమర్పించనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి వెల్లడించారు. గురువారం ఆమె కొల్లాపూర్, వరిదేల రైతు సంఘాలకు చెందిన నాయకులతో సమావేశమయ్యారు. 29న కోట మైసమ్మ, 30న పోషమ్మ, 31న ఈదమ్మ దేవత బోనాల పండుగలు నిర్వహించనున్నట్లు చైర్‌పర్సన్ ప్రకటించారు. బోనాల ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. సమావేశంలో నాయకులు చంద్రశేఖరాచారి, కర్నెవాసు, వడ్డె కృష్ణయ్య, సత్యనారాయణ, లక్ష్మయ్య, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

స్కూటీ వితరణ

కోడేరు: మండలంలోని ముత్తిరెడ్డిపల్లికి చెందిన దివ్యాంగుడు శేఖర్‌రావుకు దాత బుచ్చిరెడ్డి స్కూటీని సింగిల్ విండో చైర్మన్ చిన్నారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముత్తిరెడ్డిపల్లికి చెందిన బుచ్చిరెడ్డి భార్య జయంతమ్మ జ్ఞాపకార్థం లక్షా 30వేల విలువ చేసే స్కూటీని అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నారమ్మ, మాజీ సర్పంచ్ అంజన్‌గౌడ్, ఉపసర్పంచ్ ఎల్లస్వామి, నాయకులు నాగేంద్రం, శ్రీనివాస్ రెడ్డి, సుల్తాన్, నాగయ్యగౌడ్ పాల్గొన్నారు.

క్రీడామైదానం ప్రారంభం



లింగాల: మండలంలోని అవుసలికుంట ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి అదే గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రిన్సిపాల్ భాస్కర్‌రావు గ్రామంలో క్రీడా మైదానం ఏర్పాటు కోసం తన సొంత స్థలాన్ని ఇవ్వడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. మైదాన నిర్మాణం పూర్తి కావడంతో గణతంత్ర దినోత్సవం రోజున దాత చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ బండి ఎల్లయ్య, హెచ్‌ఎం రాములు నాయక్, పాఠశాల చైర్మన్ ఎంకయ్య, కార్యదర్శి చంద్రయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రొజెక్టర్ అందజేత



ఉప్పునుంతల: మండలంలోని తాడూరు పాఠశాలకు గురువారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని 2006–07 సంవత్సరంలో 7వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు డిజిటల్ పాఠ్యాంశాల బోధన కోసం ప్రొజెక్టర్‌ను అందచేశారు. అదేవిధంగా అచ్చంపేటకు చెందిన శివ రాజలింగం మైక్ సెట్‌ను అందజేశారు. ఈర ముష్టి సంఘం సభ్యులు పాఠశాలలో చదువుతున్న బీద విద్యార్థులకు రూ.4,700ల విలువ చేసే నోట్‌బుక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అలివేలు, ఎంపీటీసీ శ్యామలీల, ఎస్‌ఎంసీ చైర్మన్ గీత, హెచ్‌ఎం జగపతి, ఉపాధ్యాయులు వెంకట్రావ్, సుమిత్రాబాయి, గోపాలమ్మ, శ్యామల, గోపి పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



రఘురాములు

కల్వకుర్తిటౌన్: పట్టణానికి చెందిన కర్నాటి రఘురాములు అనే వ్యక్తి అదృశ్యమైనట్లు ఎస్‌ఐ రమేష్ గురువారం తెలిపారు. రమేష్ కల్వకుర్తిలో చిట్‌ఫండ్ ఏజెంట్‌గా పనిచేస్తుండగా, కస్టమర్ చిట్‌ఫండ్ విషయంలో దూషించి వేధించడంతో బుధవారం ఫోన్‌స్విచ్ ఆఫ్ చేసి ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.



చారకొండలో జెండా ఆవిష్కరిస్తున్న వైస్ ఎంపీపీ బక్కమ్మ



వెల్దండ తహసీల్దార్ కార్యాలయంలో..



తాడూరు మండలం బలాన్‌పల్లిలో విద్యార్థుల నృత్య ప్రదర్శన

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

గణతంత్ర వేడుకలను జిల్లా వ్యాప్తంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉదయాన్నే దేశనాయకుల స్మరిస్తూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయా కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రజలకు స్వీట్లు పంచి గణతంత్ర వేడుకల శుభాకాంక్షలు తెలిపారు.

– సాక్షి, నెట్‌వర్క్



కొల్లాపూర్ ఆర్డీఓ కార్యాలయం వద్ద జాతీయజెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి



ఊర్కొండలో..



బల్మూర్‌లో జాతీయజెండా ఎగురవేస్తున్న ఎంపీపీ అరుణ



లింగాల మండలం అంబట్‌పల్లిలో నృత్యాలు చేస్తూ ప్రభాతభేరిలో పాల్గొన్న విద్యార్థులు



దేశ నేతల వేషధారణలో చిన్నారులు



పదర మండల పరిషత్ కార్యాలయంలో..



కోడేరులో దేశ నాయకుల వేషధారణలో విద్యార్థులు..



కల్వకుర్తిలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



ప్రత్యేక వేషధారణలో మంచాలకట్ట విద్యార్థులు..



నాగర్‌కర్నూల్ మండలం పుల్జాలలో..



పెద్దకొత్తపల్లిలో..



తెలకపల్లిలో..



అచ్చంపేటలో..

ప్రతి ఒక్కరూ భక్తిభావంతో మెలగాలి

బల్మూర్: గ్రామ దేవతలు, కులదైవాల ఆలయల అభివృద్ధితో అందరిలో భక్తిభావం పెరిగి సమాజంలో చెడు నివారణకు ఎంతో దోహదపడుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. గురువారం మండలంలోని తుమ్మెన్‌పేట శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్మాణం కోసం తనవంతుగా రూ.5లక్షలు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతిరావు, ఎంపీటీసీ సురేందర్‌రావు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఐక్యతకు నిదర్శనం..

కులదైవాల ఉత్సవాలు గ్రామాల్లో ఐక్యతను చాటుతాయని డీసీసీ అధ్యక్షుడు వంశీకృష్ణ అన్నారు. మండలంలోని తుమ్మెన్‌పేటలో శ్రీ చెన్నకేశవస్వామి నూతన ఆలయంలో విగ్రహప్రతిష్ఠాపన పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకట్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్ పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

గణపతి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన



పూజలు చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

వెల్దండ: మండలంలోని నారాయణపూర్ గేట్ వద్ద శ్రీసిద్ధి బుద్ధి సహిత విజయ గణపతి ఆలయంలో గురువారం ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు వరప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలి..

కల్వకుర్తిరూరల్: క్రీడల్లో గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి కోరారు. మండలంలోని మార్చాలలో ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. మండలంలోని గుండూరు దర్గాలో ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సునిత, వెంకట్‌రెడ్డి, హెచ్‌ఎం రాజేంద్ర ప్రసాద్, వెంకటయ్య, నిజాముద్దీన్, రంగయ్య, శ్రీపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

గుంతకోడూరులో బీరప్ప బోనాలు



బోనాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

తాడూరు: మండలంలోని గుంతకోడూరులో కుర్వలు నిర్వహిస్తున్న బీరప్ప ఉత్సవాల్లో భాగంగా గురువారం మహిళలు భక్తిశ్రద్ధలతో ర్యాలీ నిర్వహించారు. నాగం శశిధర్‌రెడ్డి బీరప్ప ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి అర్థం రవి, పీసీసీ సభ్యుడు బాలాగౌడ్, కౌన్సిలర్ శ్రీను, గోవర్ధన్‌రెడ్డి, నరసింహ, బచ్చయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

కల్వకుర్తిరూరల్: మండలంలోని ఎల్లికల్‌కు చెందిన శివకుమార్ అనే వ్యక్తికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ రూ.18వేల సీఎం సహాయనిధి చెక్కును గురువారం అందజేశారు. అంతకముందు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ వృద్ధాశ్రమంలో జాతీయజెండాను ఎగురవేశారు. నూతనంగా ఎన్నికైన పట్టణ మహిళా సంఘం సభ్యులు ఎమ్మెల్యేను కలిశారు. కార్యక్రమంలో మనోహర, విజయగౌడ్, చైతన్య, సౌజన్య, మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి సహకారం

కల్వకుర్తి: స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామని విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్ సభ్యులు అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం పాఠశాల ఆవరణలో సరస్వతీమాత విగ్రహాన్ని, సైన్స్‌ల్యాబ్ గ్రంథాలయాన్ని ప్రారంభించారు. పాఠశాల అభివృద్ధికి విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్‌తో పాటు వందేమాతరం ఫౌండేషన్ సహకారం లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం నిర్మల పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నాగర్‌కర్నూల్ రూరల్: పట్టణంలోని జాతీయోన్నత పాఠశాల ఆవరణలోని మాజీ మంత్రి పుట్టపాగ మహేంద్రనాథ్ విగ్రహం వద్ద నూతన సంవత్సర క్యాలెండర్‌ను మహేంద్రనాథ్ కుమారుడు ఐటీఐ ప్రిన్సిపాల్ మునీంద్రనాథ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం నాయకులు నిరంజన్, వాసవీక్లబ్ చైర్మన్ శ్రీధర్, శ్రీనివాసులు, పరుషరాములు పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి సహకరించాలి

తెలకపల్లి: మండల కేంద్రంలోని యోగా భవనంలో గురువారం సహకార సంఘాల అధ్యక్ష, కార్యదర్శుల సంఘం సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా తెలుగు భవన సాధన కమిటీ కన్వీనర్ పెబ్బేటి మల్లికార్జున్ మాట్లాడుతూ తెలుగు కులస్తుల కోసం కమ్యూనిటీ భవన నిర్మాణానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో యాదగిరి, అల్లోజి, తిరుపతయ్య, సత్తి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులు నాణ్యతగా చేపట్టాలి

కొల్లాపూర్: పట్టణంలో నూతనంగా చేపట్టిన డివైడర్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి గురువారం పరిశీలించారు. నిర్మాణ పనుల గురించి కాంట్రాక్టర్‌తో చర్చించారు. పనులను నాణ్యతగా చేపట్టాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే పట్టణంలోని ప్రధాన వీధులగుండా తిరుగుతూ స్థానికులతో మాట్లాడారు. చిరువ్యాపారులను పలకరించారు. ఎన్టీఆర్ చౌరస్తాలోని టీస్టాల్‌లో టీ తాగారు. పండ్లు కొనుగోలు చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ చైర్మన్ కిషన్‌నాయక్, ఎంపీపీ బోజ్యానాయక్, నాయకులు నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్, వెంకటస్వామి, నిరంజన్, గాలియాదవ్, సాయిరాంయాదవ్, వెంకటస్వామిగౌడ్, బండి శ్రీను, వాసు, హరికృష్ణ తదితరులున్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక..

పెద్దకొత్తపల్లి: మండలంలోని ఆదిరాల సర్పంచ్ భాగ్యమ్మ, కురుమయ్య గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి సమక్షంలో గురువారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధిని చూసి ఆది రాల గ్రామస్తులు బీఆర్‌ఎస్‌లో చేరడం హర్షించదగ్గ విషయమన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.10లక్షలు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

భక్తిశ్రద్ధలతో వసంతపంచమి



అచ్చంపేట రూరల్: పట్టణంతో పాటు మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల ఆవరణలో, పలు సంఘాల ఆధ్వర్యంలో గురువారం వసంత పంచమిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం చేపట్టారు. పలు సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.

ఆంజనేయస్వామి ఆలయానికి విరాళం

పెంట్లవెల్లి: మండలంలోని మంచాలకట్టలో నూతనంగా నిర్మిస్తున్న పురాతన ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు, మత్స్యకారులు రూ.45వేలను సర్పంచ్ విజయ్‌కుమార్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోపి తదితరులు పాల్గొన్నారు.



అధికారులకు అవార్డులు

అమ్రాబాద్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా పలువురు అధికారులకు గురువారం ఉత్తమ సేవల పురస్కారాలు దక్కాయి. ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు, కలెక్టర్ ఉదయ్‌కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. పదర మండలం తహసీల్దార్ కృష్ణయ్య, ఎస్‌ఐ తిరుపతి రెడ్డి, అమ్రాబాద్ సీఐ ఆదిరెడ్డి, ఎస్‌ఐ వీర బాబు, డిప్యూటీ తహసీల్దార్ రావూఫ్, టెక్నికల్ అసిస్టెంట్ ఆంజనేయులు సేవా పురస్కారాలు అందుకున్నారు.

చారకొండ: స్థానిక ఎస్‌ఐ కల్యాణ్‌రావు ఉత్తమ అవార్డును అందుకున్నారు. అవార్డులు రావడం ఎంతో ఆనందంగా ఉందని, మరింత బాధ్యతగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు.